జనులకు కృతజ్ఞత చూపని వాడు అల్లాహ్కు కృతజ్ఞత చూపడు

అబూ హురైరహ్ రదియల్లాహు అన్హు ఉల్లేఖన: “ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: «జనులకు కృతజ్ఞత చూపని వాడు అల్లాహ్కు కృతజ్ఞత చూపడు» [ప్రామాణికమైన హదీథు] [అబూదావూద్, అత్తిర్మిదీ మరియు అహ్మద్ నమోదు చేసినారు:]

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తెలియజేశారు, ప్రజలు చేసిన మేలు మరియు మంచికి బదులుగా వారికి కృతజ్ఞతలు తెలుపని వాడు, సాధారణంగా అల్లాహ్'కు కూడా కృతజ్ఞత తెలుపడు. ఎందుకంటే ఈ రెండు విషయాలు ఒకదానికొకటి ముడిపడి ఉన్నాయి. ఎవరి స్వభావం మరియు అలవాటు ప్రజల అనుగ్రహాల పట్ల కృతఘ్నత చూపడం మరియు వారికి కృతజ్ఞతలు తెలుపకపోవడమై ఉంటుందో, అల్లాహ్ అనుగ్రహం పట్ల కృతఘ్నత చూపడం మరియు ఆయనకు కృతజ్ఞతలు తెలపడంలో లోపం చేయడం కూడా అతని అలవాటుగా ఉంటుంది.

https://sunnah.global/hadeeth/te/show/66255